క్లుప్తంగా

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

తుని: పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి అన్నారు. స్థానిక 12వ వార్డు రావాడ వీధిలో రూ.5 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను బుధవారం ఆమె కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. పట్టణంలో నూతన పాలకవర్గం అధికారంలోకి వచ్చాక పలు రోడ్లు నిర్మించామన్నారు. నిధుల లభ్యతను బట్టి దశల వారీగా అన్ని ప్రాంతాలకు నిధులు కేటాయిస్తున్నామన్నారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గ అధ్యక్షుడు ఏలూరి బాలు, మున్సిపల్ వైస్ చైర్మన్ పామర్తి మహేష్, తుని పట్టణశాఖ అధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్, జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ షేక్ ఖ్వాజా, పోతల రమణ, కమిషనర్ ప్రసాదరాజు, కౌన్సిలర్ బుద్దిగ దారేష్ పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

గోకవరం: మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని గోకవరం ఎల్ఐసీ బ్రాంచి మేనేజర్ విద్యాసాగర్ అన్నారు. స్థానిక ఎల్ఐసీ బ్రాంచి కార్యాలయంలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచి మేనేజర్ విద్యాసాగర్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో గోకవరం బ్రాంచి ద్వారా 6500 పాలసీలు సేకరించామని, ఒక్కో పాలసీకి ఒక్కో మొక్క చొప్పున నాటాలని సెంట్రల్ ఎల్ఐసీ కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. ఈ మేరకు ఆగస్టు 31 వరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి 6500 మొక్కలు నాటుతామన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ ప్రసన్నకుమార్, సిబ్బంది ఎలిపే శ్రీనివాస్, స్వరాజ్యలక్ష్మి, వెంకట్రావు, విజయ్ కుమార్, లీలా కృష్ణ, ఏజెంట్స్ అసోసియేషన్ సెక్రటరీ ఎస్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జల్‌జీవన్ మిషన్ పనులకు శ్రీకారం

జగ్గంపేట: గ్రామంలో జల్‌జీవన్ మిషన్ పనులను బుధవారం సచివాలయాల మండల కన్వీనర్, గ్రామ ఉపసర్పంచ్ బండారు రాజా, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి ఒమ్మి రఘురాం ప్రారంభించారు. జగ్గంపేట పంచాయతీలో రూ.6.30 కోట్లతో ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇస్తున్నట్టు తెలిపారు. వీధుల్లో పైపులైన్లు వేసేటపుడు రోడ్డు మీదకు వచ్చిన కట్టడాలను తొలగించవలసి వస్తుందన్నారు. మొదటి విడతగా జ్యోతుల కాలనీ, టీచర్స్ కాలనీలో ఇంటింటికీ కుళాయి కనెక్షన్ పనులు ప్రారంభించినట్టు తెలిపారు. పనులు వేగంగా పూర్తి చేసి తాగునీరు అందించాలని అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పి.రాంజీ, పంచాయతీ ఈఓ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరు లిఫ్టు ద్వారా ఖరీఫ్‌కు నీరు అందించాలి

జగ్గంపేట: నియోజకవర్గంలో 63 వేల ఎకరాలకు సాగునీరు అందించే తాళ్లూరు ఎత్తిపోతల పథకానికి మరమ్మతులు చేసి ఖరీఫ్‌కు సాగునీరు అందించాలని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ కోరారు. జగ్గంపేటలో టీడీపీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. తాళ్లూరు ఎత్తిపోతల పథకం మూలన పడిన నెలలు గడుస్తున్నా దానికి మరమ్మతులు చేయకుండా వదిలివేయడం దారుణమన్నారు. జిల్లా కలెక్టర్ సీఎస్ఆర్ నిధులు మంజూరు చేసి తాళ్లూరు లిఫ్ట్‌ను బాగుచేయించాలని కోరారు. లేని పక్షంలో రైతులతో కలిసి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

ఇండియా కూటమిని గెలిపించాలి

ప్రత్తిపాడు రూరల్: వచ్చే ఎన్నికల్లో విపక్ష కూటమి ఇండియాను గెలిపించాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు బుగత బంగార్రాజు పిలుపునిచ్చారు. మండలంలోని చింతలూరులో బుధవారం విప్లవ యువజన సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం విభజన రాజకీయాలు చేస్తూ, దేశ ప్రజల ప్రయోజనాలను దెబ్బ తీస్తోందన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా దళితులు, ఆదివాసీలు, మైనారిటీలను దేశంలో రెండో తరగతి పౌరులుగా చూస్తోందన్నారు. దేశ వినాశనానికి పాల్పడుతున్న ఎన్‌డీఏ కూటమిని ఓడించి ఇండియా (ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంట్ ఇంక్లూజివ్ అలయన్స్)ను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తాడి లక్ష్మణరావు, తాడి నాగేశ్వరరావు, మాసా రాజామణి, దుమ్మల సింహాచలం, కాద నాగేశ్వరరావు, బోడపాటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యుడిగా శేషగిరిరావు



ప్రత్తిపాడు: ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యుడిగా ప్రత్తిపాడుకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ఏఎస్ఆర్ శేషగిరిరావు నియమితులయ్యారు. ఈ విషయాన్ని పెన్షనర్స్ అసోసియేషన్ మండలాధ్యక్షుడు, విశ్రాంత ఎంఈఓ ముక్కు సుబ్రహ్మణ్యం బుధవారం తెలిపారు. జిల్లా కమిటీ సభ్యుడిగా నియమితులైన శేషగిరిరావును పెన్షనర్ల సంఘ నాయకులు సుబ్రహ్మణ్యం, బర్రే కోటేశ్వరరావు తదితరులు అభినందించారు.

పత్తి రైతు చూపు..

ప్రత్యామ్నాయ పంటల వైపు

- తెల్లబంగారు సాగుపై ఆసక్తి చూపని రైతులు
- ఏటా తగ్గిపోతున్న విస్తీర్ణం
- ఈ ఏడాది ఇప్పటివరకూ 436 ఎకరాల్లోనే నాట్లు



చామవరంలో పత్తి చేలల్లో కలుపు తీస్తున్న కూలీలు



చామవరంలో ఉన్న కొద్ది భూమిలో సాగుచేస్తున్న పత్తి, ఉల్లి పంటలు

తుని రూరల్: మెట్ట ప్రాంతమైన తుని నియోజకవర్గంలో పత్తిసాగు విస్తీర్ణం ఏటా తగ్గిపోతోంది. రైతులు తెల్లబంగారంగా భావించే పత్తి సాగుకు విరామం ప్రకటించి ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ ఏడాది పత్తిసాగు విస్తీర్ణం మరింత తగ్గిపోయింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై ఆరువారాలైనప్పటికి సాధారణ సాగు జరగలేదు. వ్యవసాయశాఖ అధికారులు అంచనాలు తలకిందులయ్యాయి. 2023–24లో పత్తి సాధారణ సాగు లక్ష్యం 4,880 ఎకరాలు. వాతావరణం అనుకూలంగా ఉన్నా ఇప్పటి వరకు రైతులు 436 ఎకరాల్లోనే పత్తి విత్తనాలు వేశారు. పదో వంతు సాగు కూడా జరగలేదు. పత్తి విత్తనాలు నాటిన రైతులు కలుపు తీత పనులు , తెగుళ్ల నివారణకు మందులు పిచికారీ చేస్తున్నారు. కొన్నేళ్లగా పంట మార్పిడి చేయాలని అధికారులు సూచించడంతో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపారు. అధిక వర్షాలతో పంటలు దెబ్బతినడం, అధిక పెట్టుబడులు, తగ్గుతున్న దిగుబడులు, కొనుగోలు కేంద్రాలు లేకపోవడం, గిట్టుబాటు ధర లభించకపోవడమే సాగు విస్తీర్ణం తగ్గడానికి కారణాలుగా తెలుస్తోంది.

తగ్గిన సాగు విస్తీర్ణం

తుని వ్యవసాయశాఖ సబ్ డివిజన్‌లో రెండు దశాబ్దాలకుపైగా పత్తి పంటను రైతులు వేలాది (పది వేల) ఎకరాల్లో సాగు చేశారు. తెగుళ్ల, పురుగుల ఉధృతితో

మండలం	సాధారణ పత్తి సాగు (ఎకరాల్లో)	ఈ ఏడాది నాట్లు (ఎకరాల్లో)
తుని	1923	201
తొండంగి	223	00
కోటనందూరు	118	24
రౌతులపూడి	1913	153
శంఖవరం	703	58
మొత్తం	4,880	436

రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీంతో నాలుగైదు సంవత్సరాలుగా పత్తిపంటకు విరామం పాటించాలని, పంటమార్పిడి చేయాలని అధికారులు విస్తతంగా ప్రచారం చేశారు. దాంతో గతేడాది ఐదు వేల ఎకరాలకు సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. వేల ఎకరాల్లో సాగయ్యే పత్తి విస్తీర్ణం ఈ సంవత్సరం వందల ఎకరాలకు పడిపోయింది. గతేడాది నాణ్యతను బట్టి గరిష్ఠంగా క్వింటాల్ పత్తి ధర రూ.10 వేలు పలికింది. పంట విస్తీర్ణం తగ్గడంతో ఈ సంవత్సరం గరిష్ఠ ధర మరింత పెరిగే అవకాశం ఉంది.

ఏటా నష్టాలే

ఏటా రెండు ఎకరాల్లో పత్తి వేసేవాడిని. ఇప్పుడు 70 సెంట్లలో పత్తి సాగు చేస్తున్నాను. పత్తి సాగు చేసిన రైతుకు ప్రతి సంవత్సరం కష్టనష్టాలే మిగులుతున్నాయి. మా కష్టంతో పాటు ఎకరాకు రూ.30 వేలు వరకూ పెట్టుబడి అవుతుంది. పంట బాగుంది అనుకుంటున్న సమయంలో ప్రకృతి వైపరీత్యాలతో నష్టాలు, దిగుబడి ఉంటే గిట్టుబాటు ధరలేక నష్టాలు వస్తున్నాయి. పెట్టిన పెట్టుబడికి వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నాం.

– ములికి పెద అప్పారావు, హెచ్.కొత్తూరు, తుని మండలం

ప్రత్యామ్నాయ పంటలు వేస్తున్నారు

కొన్నాళ్లగా మెట్ట ప్రాంత రైతులు పత్తిసాగుకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేస్తున్నారు. ఎ.అగ్రహారం, టి.తిమ్మాపురం, హెచ్.కొత్తూరు తదితర గ్రామాల్లో రైతుల ప్రధానంగా వరి, కూరగాయలు సాగువైపు మళ్లారు. డి.పోలవరం, ఎస్‌బీ పేట, ఎస్.సూరవరం రైతులు మొక్కజొన్న, కూరగాయలు పండిస్తున్నారు. నాలుగైదేళ్ల పంటమార్పిడి వల్ల భూమి సారవంతమవుతుంది.

– సుంకర బుల్లిబాబు, ఏడీఏ, తుని

దోషరహిత ఓటరు జాబితా తయారీనే లక్ష్యం

కోటనందూరు: దోషరహిత ఓటరు జాబిత తయారీనే లక్ష్యంగా ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నట్టు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ), కాకినాడ సెజ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మనోరమ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం తహసీల్దార్ ఐ.జగదీష్ అధ్యక్షతన బీఎల్వోలతో ఓటరు జాబితా తయారీపై ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్వో మనోరమ మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి వచ్చే నెల 21 వరకూ బీఎల్వోలు గ్రామాల్లో ఇంటిటా సర్వే చేసి గ్రామంలో కుటుంబాలు ఎన్ని ? ఓటర్లు ఎంత మంది ?, చనిపోయన, వలస వెళ్లిన వాటర్ల వివరాలు సేకరించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరినీ ఓటరుగా చేర్చాలని సూచించారు. ఓటరుగా చేర్చడం, ఓటరును తొలగించడంలో విధిగా సంబంధిత ధృవపత్రాలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితా తయారీలో తప్పులు దొర్లితే బీఎల్వోలే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అక్టోబరు 17 నుంచి నవంబర్ 30 వరకూ ఓటరు జాబితాకు సంబంధించి అభ్యంతరాలు స్వీకరిస్తామన్నారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీఐ సహకారంతో హాస్టల్ విద్యార్థులకు దినపత్రికలు

జగ్గంపేట: స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహానికి జగ్గంపేట సీఐ సూర్యఅప్పారావు ప్రతినెలా దినపత్రికలు వేయించాలని నిర్ణయించారు. వీటికి అయ్యే ఖర్చు తానే భరిస్తానని సీఐ తెలిపారు. హాస్టల్ విద్యార్థులు ప్రతిరోజూ దినపత్రికలు చదవడం వల్ల ఎంతో విజ్ఞానం వస్తుందన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం జగ్గంపేటలో హాస్టల్‌కు సాక్షి, ఈనాడు, ఆంధ్రజ్యోతి దిన పత్రికలు వేయిస్తున్నట్లు చెప్పారు. హాస్టల్ విద్యార్థులు సీఐను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

జనం మెచ్చిన పాలన సీఎం జగన్‌కే సాధ్యం

- ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్
- శరభవరంలో గడపగడపకూ మన ప్రభుత్వం



శరభవరంలో మహిళకు ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్

ప్రత్తిపాడు రూరల్: జనం మెచ్చిన పాలన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని శరభవరంలో బుధవారం ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ అమరాధి కాశీ, వైఎస్సార్ సీపీ నాయకులు రంగనాథం అబ్బాయి, రామిశెట్టి దొరబాబు, అటికే సత్యనారాయణ, బర్రె రాజబాబు, బర్రె రామకృష్ణ తదితరులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత నాలుగేళ్లలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రతి కుటుంబానికి వివిధ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించారు. గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే పర్వత దృష్టికి తీసుకురాగా ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత నాలుగేళ్లలో జరిగిన అభివద్ధిని చూసి మరోసారి వైఎస్సార్ సీపీని గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్‌బాబు, వైఎస్సార్ సీపీ జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ రామిశెట్టి చినబాబు, ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, హౌసింగ్ ఏఈ కె.వెంకటేశ్వరరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ, మండల కో ఆప్షన్ సభ్యుడు గంటా మహాలక్ష్మీరావు, ఏఎంసీ డైరెక్టర్ గోళ్ల శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్వోప్లాంట్ ప్రారంభం



ఒంటిమామిడిలో ఆర్వోప్లాంటును ప్రారంభించిన దివీస్ ప్రతినిధులు

తొండంగి: మండలంలోని ఒంటిమామిడిలో దివీస్ ల్యాబోరేటరీస్ లిమిటెడ్ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్వోప్లాంట్‌ను బుధవారం దివీస్ సీనియర్ మేనేజర్ ఆర్.సుధాకర్, గ్రామ ఉపసర్పంచ్ గోసల కిషోర్ ప్రారంభించారు. తీరప్రాంత గ్రామాలకు రక్షిత తాగునీరు అందించాలన్న లక్ష్యంతో దివీస్ కంపెనీ రూ.15 లక్షలతో ఈ ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు ఏటీడబ్ల్యూ (ఎనిటైమ్ వాటర్) కార్డులు, వాటర్ తీసుకెళ్లేందుకు కేన్‌లు అందించామన్నారు. సీఎస్ఆర్ నిధుల ద్వారా తీరప్రాంత గ్రామాల్లో సీసీరోడ్లు నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో దివీస్ ప్రతినిధులు బి.వాసుబాబు, ఈఎస్ నాగరాజు, పెదపూడి శ్రీను, పి.నాని, కింతాడ చిలకయ్య తదితరులు పాల్గొన్నారు.

అరుణ్‌కుమార్ సేవలు ఆదర్శనీయం

తొండంగి: మండల పరిషత్ అధ్యక్షుడిగా అంగుళూరి అరుణ్‌కుమార్ అందించిన సేవలు అందరికీ ఆదర్శనీయమని ఎంపీపీ దడాల సువర్ణలత, జెడ్పీ వైస్ చైర్మన్ మేరుగు పద్మలత అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దడాల సువర్ణలత అధ్యక్షతన బుధవారం మండల సాధారణ సమావేశం జరిగింది. తొలుత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎంపీపీ అంగుళూరి అరుణ్‌కుమార్‌కు సంతాపం తెలిపారు. ఎంపీపీగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మండల సమావేశంలో ఎంపీడీఓ పసపులేటి సతీష్ పలు అంశాలను వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.సుబ్రహ్మణ్యం, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ దూళ్లిపూడి అంజి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

గ్రామాల్లో విస్తృతంగా ఎస్ఈబీ దాడులు

ప్రత్తిపాడు: స్థానిక స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) పరిధిలోని గ్రామాల్లో దాడులు నిర్వహించి, ముగ్గురిపై కేసు నమోదు చేసినట్టు ప్రత్తిపాడు ఎస్ఈబీ సీఐ పి.అశోక్ బుధవారం తెలిపారు. శంఖవరం మండలం వజ్రకూటంలో సీతమ్మ కొండ వద్ద సారా స్థావరాలపై దాడులు చేసి సారా తయారీకి సిద్ధం చేసిన 400 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. ఈ ఘటనలో కందిపల్లి తాతారావు, కందిపల్లి మణికంఠపై కేసు నమోదు చేశారు. ఏలేశ్వరం మండలం సిరిపురంలో ఐదు లీటర్ల సారాతో పలివెల లోవలక్ష్మిని అదుపులోకి తీసుకున్నట్టు ఆయన వివరించారు. ఈ దాడుల్లో కాకినాడ ఎస్ఈబీ సీఐ పి.సునీల్, ఇంటిలిజెన్స్ ఎస్ఐ కె. గిరిధర్, ఎస్ఈబీ ఎస్సై బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సేవలు వెలకట్టలేం

పింఛన్లకు వందనం



రెండేళ్ల క్రితం నాకు కాలు విరిగి ఆస్పత్రి పాలయ్యాను. రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీలో చికిత్స పొందాను. ఆ సమయంలో మా వలంటీర్ 30 కిలో మీటర్ల దూరంలో నేను చికిత్స పొందుతున్న ఆస్పత్రికి సొంత ఖర్చులతో వచ్చి నాకు పింఛను సొమ్ము అందజేసింది. వలంటీర్లు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి.

– అరసాల చిట్టమ్మ, పింఛను లబ్ధిదారురాలు, గోకవరం

కష్టాలు గట్టెక్కాయి



నేను దివ్యాంగుడిని. గతంలో పింఛను సొమ్ము తీసుకోవాలంటే పంచాయతీ కార్యాలయానికి వెళ్లి తీసుకోవాల్సి వచ్చేది. నడవలేని స్థితిలో చాలా యాతనలు పడి పింఛను తీసుకునేవాడిని. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక గ్రామ వలంటీర్ ప్రతి నెలా 1వ తేదీన తెల్లవారకముందే నేరుగా మా ఇంటికే వచ్చి పింఛను అందిస్తున్నారు. అంతేకాకుండా ఇంటికి వచ్చి మాకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి పథకాలు అందిస్తున్నారు. వలంటీర్లు లేకపోతే నేను చాలా అవస్థలు పడాల్సి వచ్చేది.

– మందపాటి వెంకటరత్నం, పింఛను లబ్ధిదారుడు, గోకవరం

రెండు లారీలు ఢీ

ఇద్దరికి గాయాలు



క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలిస్తున్న హైవే సిబ్బంది, స్థానికులు

జగ్గంపేట: పదహారో జాతీయరహదారిపై జగ్గంపేట వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి వస్తున్న మరో లారీ ఢీకొట్టిన ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. హైవేపై జగ్గంపేటలో గత మూడు రోజులుగా ఒక లారీ నిలిచిపోయింది. బుధవారం సాయంత్ర పశ్చిమ బెంగాల్ వెళుతున్న లారీ ఆగి ఉన్న లారీని బలంగా ఢీకొట్టింది. ఆ సమయంలో క్లీనర్ డ్రైవింగ్ చేస్తున్నట్లు తెలిసింది. ఈ ప్రమాదంలో ఢీకొట్టిన లారీ క్లీనర్, డ్రైవర్‌ను గాయాలయ్యాయి. వారిని హైవే పోలీసులు ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై ఎటువంటి కేసు నమోదు చేయలేదని జగ్గంపేట పోలీసులు తెలిపారు.

పది రోజుల్లో మూడు ప్రమాదాలు

జగ్గంపేట పోలీసు సర్కిల్ పరిధిలో ఆగి ఉన్న లారీలను వెనుక నుంచి వస్తున్న లారీలు ఢీకొన్న ఘటనలు గత పది రోజుల్లో మూడు జరిగాయి. ఒక ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్ విజయవాడలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. జాతీయ రహదారిపై లారీలను నిలపకుండా హైవే పోలీసుల తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్
- గ్రామాల్లో జోరుగా 'జగనన్న సురక్ష'



శంఖవరంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్

శంఖవరం: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. స్థానిక సచివాలయం–3 వద్ద బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామంలోని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ కారణం చేతనైనా అందకపోతే అర్హులైన వారిని గుర్తించి ఈ కార్యక్రమం ద్వారా పథకాలు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం జన్మభూమి కమిటీల పేరుతో పేదలను దోచుకుందన్నారు. ప్రస్తుతం గ్రామ వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల ఇంటికే పథకాలు అందుతున్నాయన్నారు. ప్రజలు జగనన్న సరక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ పర్వత రాజబాబు, తహసీల్దార్ కె.సుబ్రహ్మణ్యం, ఉప సర్పంచ్ చింతనీడి కుమార్, ఎంపీటీసీలు నడిగట్ల నానాజీ, అడపా వీరబాబు, వైఎస్సార్‌సీపీ నాయకుడు బైరా శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ ఫలాలు

తుని: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మున్సిపల్ చైర్ పర్సన్ ఏలూరి సుధారాణి అన్నారు. స్థానిక బ్యాంకు కాలనీలో 12వ వార్డు సచివాలయం వద్ద బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది పేదలకు మేలు జరిగిందన్నారు. ప్రజలు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు పలు రకాల సర్టిఫికెట్లు అందజేశారు కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ఏలూరి బాలు, వైస్ చైర్మన్ దంతులూరి రూపాదేవి, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్, జిల్లా వక్ఫ్ బోర్డు వైస్ చైర్మన్ షేక్ క్వాజా, గాంధీసత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, జెడ్ఆర్‌యూసీసీ సభ్యుడు బోడపాటి శ్రీను, కౌన్సిలర్ చింతకాయల భారతి తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: జగనన్న సురక్ష ద్వారా ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయని మండల ప్రత్యేకాధికారి జీవీవీ ప్రసాదరావు అన్నారు. మండలంలోని యర్రవరంలో ఆయన అధ్యక్షతన బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో లబ్ధిదారులు అధికారులు, ప్రజాప్రతినిధులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. తహసీల్దార్ చిన్నారావు, సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు, మాజీ సర్పంచ్ నీరుకొండ సత్యనారాయణ, నీరుకొండ అర్జునరావు, గుల్లంపూడి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు

ప్రత్తిపాడు రూరల్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజల చెంతకు ప్రభుత్వ సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని శరభవరంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని లబ్ధిదారులకు ఎమ్మెల్యే ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్‌బాబు, వైఎస్సార్ సీపీ జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ రామిశెట్టి చినబాబు, ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, గ్రామ సర్పంచ్ అమరాది వెంకట్రావు, ఎంపీటీసీ అమరాధి కాశీ, ఏఎంసీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ, మండల కోఆప్షన్ సభ్యుడు గంటా మహాలక్ష్మిరావు తదితరులు పాల్గొన్నారు.

యర్రంపాలెంలో..

గండేపల్లి: మండలంలోని యర్రంపాలెంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు తహసీల్దార్ వీవీ సత్యనారాయణ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈఓపీఆర్డీ మూర్తి, గ్రామ సర్పంచ్ ఇజ్జిన చిన్నారి, గ్రామ సచివాలయ కన్వీనర్లు నిమ్మలపూడి శ్రీహరి, ముత్యాల రామారావు, గుణ్ణం వీరబ్బు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయాలి

జగ్గంపేట: సచివాలయ సిబ్బంది, గామ వలంటీర్లు బాధ్యతగా పనిచేయాలని రాష్ట్ర వైఎస్సార్ సీపీ సేవాదళ్ కార్యదర్శి ఒమ్మి రఘురాం సూచించారు. మండలంలోని రామవరంలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలోని 87 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వసంతకుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు రామన్నదొర, సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.



యర్రవరంలో మహిళకు సర్టిఫికెట్ అందజేస్తున్న అధికారులు



రామకృష్ణపురంలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ తోట రవి

ప్రజా సమస్యల పరిష్కారానికే..

రౌతులపూడి: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రత్తిపాడు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జిగిరెడ్డి రమణమ్మ అన్నారు. మండలంలోని గంగవరంలో బుధవారం ఎంపీడీఓ ఎం.గోవింద్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ప్రత్తిపాడు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జిగిరెడ్డి రమణమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ప్రజలు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సైపురెడ్డి కనకలక్ష్మి, సోమరౌతు చెంచుబాబు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



తునిలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న నాయకులు

ప్రత్తిపాడు రూరల్: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని తహసీల్దార్ పీవీవీ గోపాలకృష్ణ అన్నారు. మండలంలోని యూజే పురంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్‌బాబు, గ్రామ సర్పంచ్ నడిగట్ల త్రిమూర్తులు, ఎంపీటీసీ మేడసాని సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

కిర్లంపూడి: గ్రామాల్లో ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి ప్రభుత్వ ఫలాలు అందించేందుకే జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ తోట రవి తెలిపారు. మండలంలోని రామకృష్ణాపురంలో బుధవారం ఎంపీడీఓ బడే రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, తోట గాంధీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కంట సరస్వతి, వైఎస్సార్ సీపీ నాయకులు ఉరదాసు రామధర్‌బాబు, వనపర్తి కృష్ణ, గుటూరి పోలారావు, కనపర్తి నాగమణి, డిప్యూటీ తహసీల్దార్ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.